★ అదృష్టము ★

* శ్రీమతి పి. జె లక్ష్మి *

"అమ్మా సరోజా నీవుకూడా ఉత్తరం వ్రాయి ఆ ఉత్తరంకూడా ఈరోజే పోష్టు చేస్తాను" అని అన్నారు వెంకట్రావుపంతులు "అల్లాగే నాన్నా" అని సరోజ ప్రకాశరావుకు ఉత్తరం వ్రాసేందుకు తనగదిలో కెళ్ళింది. వెంకట్రావుపంతులుగార్కి సతీసు బాబు కొడుకు, సరోజ కూతురు సతీసుడు బి ఏ చదువుతున్నాడు. 25 సం॥ల వయస్సు సరళ కేశవరావుగారి ఏకైక పుత్రిక సతీసు భార్య ఆమె పుట్టింట్లోనేఉంటోంది సరోజ 18 సం॥ల వయస్సు బాలిక ఆమెను వకీలు విశ్వేశ్వరరావుగారి కనిష్ఠ పుత్రుడైన ప్రకాశరావునకు ఇచ్చి వివాహం చేశారు వివాహానంతరం కట్నంలో కొంత డబ్బు ఇవ్వలేదన్న మిషచేత అత్తవారింటికి రాకపోకలు తగ్గించాడు ప్రకాశరావు. ఎన్ని పండుగులకు రమ్మనమని పిల్చినా ఒకటే ఫలితం, రాకపోవటమే '

ఆ పండక్కి సతీస్కు-చను వైపోయి భార్యతో సహా వచ్చాడు వెంకట్రావుపంతులుగార్కి తన కుటుంబం యావన్మందితో సంతోషంగా పండుగ చేయాలనికోర్కె ఎప్పుడూ ఎవరో వకరు రాకపోవటమో ఏదో వకలోపమో, కొడుకూ, కోడలూ వచ్చారని, అల్లుడు కూడావస్తే తమ కుటుంబం అంతా సంతోషంతో కాలం గడపచ్చని వారి ఊహ అతడొక్కడే ఉత్తరం వ్రాస్తే రాడేమోనని కూతురిచేత కూడా ఉత్తరం వ్రాయిస్తున్నాడు ముందుగా తను తీసుకురావటానికి ఆతర్వాత వెళ్ళినా నెపం తన మీద ఉండదని

ప్రకాశరావుకు సరోజంటే తగని ప్రేమ తండ్రి కూడా తన తల్లి మాటంటే వజ్రబాణంతో సమానమైన విలువగలదానిగా తలుస్తాడుగదా! ఇంత చిన్నతనంలోనే తల్లి నెదిరిస్తే ఏం విఘాతాలు సంభవిస్తాయోనని భార్య యందున్న ప్రేమను గుప్తపరచి, తల్లిని గౌరవిస్తున్నాడు సావిత్రమ్మగారి కోరికమీదనే సరోజను పెండ్లి చేసారు ప్రకాశానికి సరోజ అందచందాలు, గుణాలు, ఆబాలికయొక్క నడవడిక మొదలైన విషయాలన్నింటినీ పరీక్షించి, కొడుక్కి తగ్గ పిల్లని నిశ్చయించిన తర్వాతే పెండ్లి చేసారు కాని వెంకట్రావుపంతులుగారు కట్నం లోపం చేసారని, ఆ కోపం సరోజ మీద తీర్చుకోవాలని నిశ్చయం చేసుకొంది సావిత్రమ్మ. అంతేగాని ఆవిషయం సరోజకేమీతెలియదని, ఆమె, తనకుమారుడు కులాసాగా ఉండటమే వివాహపవిత్రోద్దేశమని తెలియదా? కాదు, ధన కాంక్ష. వారు సంతోషంగా ఉంటే, తమకు ద్రవ్యం ముట్టదేమోనని భయం. ప్రపంచంలో ఎంతమంది తల్లిదండ్రులు చేసిన పనులకు అత్తవారిళ్ళల్లో కుమార్తెలు బాధపడుట మనం చూడటం లేదు సరోజ జీవితనావ సావిత్రమ్మగారి క్రోధ ప్రవాహంలో ఎట్లా,ఎటుకొట్టుకు పోతుందో ఎవరు చెప్పగలరు?

అప్పుడే వచ్చిన ఉత్తరం చూచి తన్మయుడయ్యాడు ప్రకాశం, ఆ ఉత్తరం ఎన్నిసార్లు చదివాడో ఆవంటరి గదిలో ఎవరికి తెలుసు? ఆ పండుక్కి తప్పకుండా అత్తవారి ఊరు వెళ్ళాలని నిశ్చయించుకున్నాడు ఆ ఆలోచనలో ఇతర ప్రపంచం ఏమీ తెలియటంలేదు భార్యను చూడాలని ఆమె తలపులలో నిమగ్నుడైన ప్రకాశానికి తల్లి కంఠధ్వని విని తిరిగి బాహ్యప్రపంచంలోకొచ్చాడు. కంఠధ్వని ప్రక్కగదిలోనుంచని, తల్లిదండ్రులు తనను గురించే మాట్లాడు కొంటున్నారని గ్రహించి శ్రద్ధగా విన్నాడు వాళ్ళ సంభాషణ ఆమాటల ఫలితం తన మామగారు ఆరోజే వస్తున్నట్లు ఆ ఉత్తరం ద్వారా తెలిసికొన్నారని, ఆయన వచ్చినట్లయితే వెళ్ళటమా మానటమా అని వారు ఆలోచించు కొంటున్నారని తెలిసింది. అప్పుడే "మీరెవరూ రాకపోయినా నేను మాత్రం వెడుతానని" చెపుదామని గది గుమ్మందాకా వచ్చి, హృదయ వేగాన్ని తగ్గించి విరమించాడు మధ్యాహ్నం 12 గంటలకు విశ్వేశ్వరరావుగారి వియ్యంకుడైన వెంకట్రావుపంతులుగారు వచ్చారు వియ్యపురాలి ఆదరణవల్ల వెంకట్రావు ఆ పండుక్కి వచ్చుటకు వారు సమ్మతిస్తారేమో ననుకున్నాడు ఆ రాత్రి 7 గంటలైంది అప్పుడే వచ్చిన వియ్యంకుణ్ణి,తనఅల్లుడ్ని క్షేమాలు అడిగాడు ఇంతట్లో సావిత్రమ్మగారు వచ్చి, అన్నయ్యగారు ఎప్పుడు భోంచేసారో, భోజనానికి లేవండని హెచ్చరించింది స్థిమిత పడ్డాక చెప్పవచ్చునుకున్నాడు పంతులుగారు అంతా భోజనాలకు వెళ్ళిపోయారు నవ్వులు, సరసాలు, మధ్య మధ్య సూటీపోటీగా దెప్పుళ్ళు, వేళాకోళాలతో భోజనాలు ముగించారు వెంకట్రావుగారు అవిధంగా జరుగుతుందనుకోలేదు ఏం చెప్పు

తారో, దెబ్బలాడుతారో అని భయపడ్డాడు అటువంటి దేమీ జరగనందుకు భగవంతునికి ధన్యవాదాలర్పించాడు ముందుకూడా సీవేగతని.

సావిత్రమ్మగారు కూడా వచ్చింది వాకిట్లోకి "ఆఁ అరుగో అక్కయ్య గారు కూడా వచ్చారు" అన్నాడు పంతులుగారు. "ఆఁ ఏం నాతో ఏమైనా పనుందా?" అంది సావిత్రమ్మ

వి మనల్ని పండుక్కి తీసుకు వెళ్ళటాన్కి వచ్చార్ట.

సా. మన నిశ్చయాన్ని ఇదివరకు రమ్మనమని చెప్పినప్పుడే తెల్పాము కదూ!

వెం అమ్మో! అక్కయ్యగారూ మీ నిశ్చయాన్ని చెప్ప లేదనికాదు నేనుకూడా ఇవ్వాలనే ఉద్దేశ్యంచేతే అంగీకరించాను నాకు నిందపడే యోగం ఉండబట్టీ, పంట నాశన మవబట్టీ, వ్యాపారంలో వస్తుందనుకొన్న డబ్బురాక పైపెచ్చు చేతిడబ్బు కట్టుకోవలసిరాబట్టీ ఇయ్యలేకపోయాను. ఈ సంవత్సరం పంటలో తప్పక యిస్తాను పెండ్లి అయిన ఈ 8 మాసాలనుంచీ సరోజనుచూస్తే నాకడుపు తరుక్కుపోతోంది ఎప్పుడైతే మీ ఉత్తరం చూచిందో ఆరోజునుంచీ మనో వ్యాధితో బాధపడుతోంది ఎప్పుడూ ఆగదిలోనే కాల క్షేపం చేసుకొంటుంది అది ఆ మనోవ్యాధితో మర ణిస్తుందేమోనని నా భయం బావగారు, అక్కయ్య గారు ఇవి చేతులు కావు, కాళ్ళనుకొని నన్ను మన్నించండి మీకు నమ్మకం లేకపోతే నేను మీ బాకీ యావత్తూ తీర్చాకనే సరోజను కాపురానికి తీసుక్కెళ్ళండి ప్రకాశం రాక పోకలకు నిర్బధం తొలగించండంటూ కాళ్లావేళ్ళా పడి బ్రతిమలాడాడు మామ గారి మాటలు విన్న ప్రకాశం నిశ్చేష్టుడయ్యాడు సరే లెండని దంపతులంగీకరించారు

వి బావగారూ మీరు వెళ్ళండి ఎల్లుండి మేము బయలు దేరుతాము

వెం: నిజమేనా? బావగారూ

వి నిజంగానే నండీ మీ చెల్లెలకు చీరలు వగైరా కొని అట్టేపెట్టండి

వెం మీకు అంతదయ రావాలేగాని చీర్లకేంలోటు? దేము డిచ్చినంతలో నాకు మాత్రం ఇంకెవరున్నారు

సా: మీబావగార్కి జామారు మర్చిపోతారేమోనని కాబోలు నన్ను గురించి ప్రత్యేకించటం. అంతటితో ఆ సంభాషణ విచ్చిపోయి అంతా సంతోషంతో నిద్రపోయారు తండ్రి రాజమండ్రీ వెళ్ళినదగ్గిరనుంచీ సరోజకు ఒకటే ఆందోళన తన అత్తవారు అంతాగాని, కనీసం తన భర్తయినాగాని వస్తారా? రారా అని అప్పటికి ఉదయం 9 గంటలయింది. శాంతమ్మ వంట చేస్తోంది సతీసు సరళలు గదిలో కూర్చుని హాస్య విలాసాలలో మునిగి ఉన్నారు సరోజ గది కిటికీలో కూర్చుని ఆలోచిస్తోంది చెప్పుల చప్పుడు విని, సరోజ తండ్రిని చూచింది ఆమె నిస్పృహతో మంచంమీద కూలిపోయింది శాంతా! అన్న తండ్రి పిలుపువిని, సతీసు, వంటింట్లోంచి శాంతా వచ్చారు పంతులుగారు అక్కడ' కుర్చీలో కూర్చున్న అనంతరం ఏమన్నారని సతీసు, శాంతా వక్కసారే ప్రశ్నించారు.

వెం రేపు వస్తారట

శాం అంతానా?

సతీసు బాగా మాట్లాడారా నాన్నా?

వెం ఆఁ ఏమో వారిష్టం, అల్లుడే వస్తాడేమో!

శాం స్నానానికి లేవండి నీళ్ళు చల్లారిపోతాయి

వెం సరే,తోడు వస్తున్నా ఆ ఫోజేదీ?

శాం ఇక్కడేఉండాలి, సరళా, అ, వస్తున్నా నత్తయ్యా అని అత్తగారి వెన్కెవెళ్ళింది సతీసు గదిలోకి వెళ్ళాడు సరోజ ఏంచేస్తూందో తెలసినపంతులుగారు స్నానానికి వెళ్లాడు దొడ్లోకి ఆరాత్రంతా సరోజకు నిద్రలేదు, భాగవతము చదువుతోంది అది నరకాసురవధఘట్టం, ఆ కృష్ణుడు మూర్చ పోవటమూ అప్పుడు సత్యాదేవి ధనుర్బాణాలు తీసుకొని బాణం సంధించ బోవటం, నరకాసురుడు తనలో "రాకేందు బింబయై"అని అనుకొన్న ఆపద్యం ఎన్నిసార్లు చదివిందో ఆహా ఎంత పూజ్యురాలు సత్యాదేవి! తనప్రతిభ భర్తసమక్షంలోనే వెల్లడి చేసుకొందుకు ఎన్ని జన్మల తపస్సు చేసివుండాలి ఆహా రేపేగదా వారువస్తారు.సరోజా పెండ్లిలోతప్ప మళ్ళావార్ని చూసే అదృష్టం కల్గలేదుకదా ఎంత దురదృష్టవతిని భర్తప్రేమకు దూరమైన నాజన్మ కాల్చనా, ఆ సత్యాదేవికీ నాకూ పోలికెక్కడ అని ఆలోచిస్తూ, కొంతసేపు చదువుతూ కొంత సేపు నిద్రకు ప్రయత్నిస్తూ ఆరాత్రి వేగిస్తోంది సరోజకు తెల్లవారి నట్లేతెలియదు అప్పుడే వదిన అభ్యంగన స్నానంచేసి సరోజను లేపడం

కోసం వచ్చింది. ఇంతలో వాకిట్లో బండి ఆగిన చప్పుడు విని, మిగిలినవారంతా వచ్చారు ప్రకాశరావు బండి దిగంగానే ఒక్కసారి కలయజూసి, తలవంచుకున్నాడు సరోజ ఈసంగతే గమనించలేదు మామూలుగా గదిలో వంటరిగా ఆలోచిస్తోంది "శాంతా నీళ్ళుతే" అన్న తండ్రి పిలుపు విని, తెల్లవారినట్టు తెలుసుకొని, మెలకువగా ఉన్నట్టు తనవారు గ్రహించలేరని అప్పుడే ప్రక్కమీద వాలింది ప్రకాశరావు కాళ్లుకడుక్కొని కూర్చున్న తరువాత కుశలప్రశ్నలడిగి అమ్మా నాన్నగారు రాలేదేమన్నారు "అమ్మకు కొంచెం సుస్తీగాఉంది, నేనే వచ్చాను" అని ప్రకాశరావు బయలు చెప్పేకు ఈ లోగా సరళ కాఫీవగైరా పట్టుకొచ్చి నిల్చుంది "మీ అన్నయ్యగారేగా ఇయ్యి" అన్నాడు సతీసు కాఫీ ఇచ్చి సరోజను పిల్చేందుకు వెళ్ళింది సరళ అల్లుడికి అభ్యంగనస్నాన ప్రయత్నంమీద అంతా లోపలికెళ్ళారు.

సరళ సరోజ గదిగుమ్మం వద్ద నుంచుని "వదినా తలుపు" అంది సరోజ తలుపు తీసింది సరోజను చూసి సరళ నిర్ఘాంతపోయింది కళ్ళు ఎరుపులై వాచి నిద్రలేమిని తెల్పుతున్నాయి కొంచెం సంబాళించుకొని, వదినా అట్లా వున్నావేం? ప్రకాశం అన్నయ్య వచ్చాడు

స ఆః నిజంగా!

సరో, అవును వదినా నిజం [illegible] స్నానం చేస్తున్నాడు ఇంకా చూడు అని [illegible]దేరారు సరోజకు ఎదురయ్యాడు ప్రకాశం. సరోజ ఎవరైనా చూస్తారేమోనని సిగ్గుపడి గదిలోకి తప్పుకొని అతనికేసి చూసింది ప్రకాశం నిశ్చేష్టుడయ్యాడు సరోజను ఇప్పుడు "గుర్తుపట్టేందుకు వీలులేదు అప్పటి సరోజకు, ఇప్పటిసరోజకు, ఎంత తేడా ఉంది! ఈఅవస్థకు కారణం తనేగదా' అని నిట్టూర్పు విడిచి బట్టలు ధరించేందుకు తనకిచ్చిన గదిలోకి వెళ్ళాడు

"అప్పుడే 11గంటలైంది వంటైందా అమ్మా" అన్నాడు సతీసుగుమ్మల్లో[illegible]చుని "అయిందిబాబూ వడ్డిస్తున్నారండి బావకు స[illegible]గి పట్టుబట్ట ఇవ్వండి" అని వడ్డన ప్రయత్నం [illegible] శాంత ముందు పంతులుగార్కి తర్వాత ప్రకాశం, ఆపైనే సతీసు వారి ఎదురుగా సరోజ, సరళలు వడ్డనపూర్తైంది భోజనాల ఉపక్రమణ, కబుర్ల ఉపక్రమణ ఒకేసారి జర్గాయి ముందున్న సరోజను చూస్తూ, జవాబిస్తున్నాడు ప్రకాశం పక్కనున్న సరళ గమనిస్తూంది. "వదినా ముందు భోంచెయ్యి అన్నయ్య ఇక్కడేఉంటాడు, తర్వాత చూద్దువుగాని అన్నీ అట్లానే ఉంచేసావు" అని నిమ్మళంగా అంది ఆమాటకు సరోజ భర్తముఖంలోకి చూసి నవ్వింది ఆవిధంగా సంతోషంగా భోజనాలు ముగించాక ఆగదిలో పక్కవెయ్యమ్మా అతను కొంచెంసేపు నిద్ర పోతాడని అంది శాంత సరే అనివెళ్ళింది సరోజ వెంకట్రావుగారి ఆనందం వర్ణనాతీతం

ఆరాత్రి వివాహానంతరం కలుసుకొన్నారు ఆదంపతులు "సరోజా నావల్లనేగదా నీకు తీరనిబాధ కల్గించాను" అని అన్నాడు ప్రకాశం

స నాబాధ కేమిగాని అంతా క్షేమమా అంది

ప్ర ఆ, అట్లా ఉన్నావేం! కళ్ళు ఎరుపులైనవేం. నాకోసం బెంగపెట్టుకున్నావా! నన్ను మర్చిపోయాననుకున్నావా! తన్నుతను మర్చిపోయే అవివేకి ఎవరైనా ఉంటారా! అని ఆమె వద్దకష్టాన్ని మరపించాడు ప్రకాశం అంతా ఆనంద సముద్రంలో మునిగిపోయారు

పండుగనాడు జరిపంచలతో నానా రకాలైన పిండివంటలతో ప్రియురాలి ప్రేమతన్మయంలో నిమిషంగా గడిచింది మరునాడుకూడా ఏలోపమూ లేకుండా గడిచింది ఆరోజు ప్రకాశం ప్రయాణం సరోజ దుఃఖం చూడలేక అనేక విధాలు ఊరడిస్తున్నాడు ఎట్టకేలకు బ్రతిమాలి లాలించి ఒప్పించాడు వెంటనే ఉత్తరం వ్రాస్తానని, సమాధానం వ్రాయమని చెప్పాడు కన్నీటితో మరువరుగదా? మరువరుగదా' అని సరోజ పదే పదే హెచ్చరించింది "ఏం భయంలేదు" అని అనేకసార్లు ఊరడించాడు ప్రకాశం. చివరకు వాకిట్లోకి బండి వచ్చింది వెళ్ళక తప్పదు, శలవా అన్నాడు కన్నీటితో విడువలేక విడువలేక కౌగిలి వదిలింది సరోజ బండీవద్దకంతా వచ్చారు అందరిదగ్గిరా శలవు తీసుకున్నాడు ప్రకాశం ఉత్తరం వ్రాయిబాబూ అంది శాంత రెప్పవాల్చకుండా సరోజకేసి చూస్తూనే ఉన్నాడు ప్రకాశం అందరి దృష్టిపథం దాటింది బండి ఆ ప్రేమదంపతుల్నిఏంచేస్తాడో గదా భగవానుడు

ప్రకాశరావు ఇంట్లో అడుగు పెడుతూనే "అమ్మా" అన్నాడు "బుచ్చిబాబూ అమ్మకు జ్వరం వచ్చింది పెద్దబాబు ఊళ్ళోలేరు," అంది దాసీ సుబ్బి. గబగబా తల్లి

మంచందగ్గరకొచ్చి పిల్చాడు. "అమ్మా, అమ్మా" అని ఆమెకు వొళ్ళు తెలియని జ్వరం డాక్టరు దగ్గరకెళ్ళి తెలుసుకున్నాడు టైఫాయిడ్ అని. ప్రకాశానికి ఖంగారు ఎక్కువైంది వెంటనే ఏలూరుకు టెలిగ్రాం ఇచ్చాడు

నిన్ననేగదా ప్రకాశం వెళ్ళింది, ఇంతలో ఈ టెలిగ్రాం ఏమిటని అంతా హడిలిపోయారు. విప్పి చదివాడు సతీసు "మాతల్లికి జబ్బుగా ఉందని ఇంటిలో మరో మనిషి ఎవరూ లేరని సరోజను తీసుకురావలసిందని" ఉంది "సరోజను తీసుకొని నీవు వెళ్ళు నాన్నగారు ఎప్పుడు వస్తారో ఊరునుంచి, త్వరగా సిద్ధమవండి" అని బండి తీసొకొచ్చేందుకు వెళ్ళేడు సతీసు

ఇంటిలో అడుగు పెట్టంగానే వెన్కటి సంగతులన్నీ సరోజన్ను భయపెట్టినవి వెంటనే ధైర్యం తెచ్చుకొని లోనికివెళ్ళింది అదిమొదలు సరోజ అత్తగారి పరిచర్యలో లీనమైంది నెలరోజులైంది సరోజ అత్తగారింటికొచ్చి అప్పుడప్పుడు "సరోజా నిద్రలేకపోతే జబ్బు చేస్తుంది సుమా జాగ్రత్త" అనేవాడు ప్రకాశం. "మీఎదట ఉంటే ఏంభయములేద"నేది నవ్వుతూ ఆనెలలోనే సరోజ ఆప్తురాలైంది అందరికీ సరోజంటే ఆరవప్రాణమైంది సావిత్రమ్మగార్కి సరోజ సేవాఫలితంగా తిర్గి ఆరోగ్యం కల్గింది ఎవరినోటంట విన్నా సరోజ సేవాఫలమే తన ఆరోగ్యానికి కారణమని వినేది తనకు సరోజ యందున్న భావానికి సిగ్గుపడి, అంతా ప్రేమగామార్చి సరోజ సంతోషమునకు ప్రయత్నించేది సరోజ ఆఇంటి ఇలవేల్పైంది ఆమె మాట వేదాక్షరమైంది ఆమెజీవిత నావ ఈవిధంగా ఒడ్డుకుచేరునని ఎవరనుకొన్నారు? అది ఆమె అదృష్టఫలితమే.

—★—

పిక్క--మక్కి

• శ్రీ టి ఆర్ శేషాద్రి •

సాధారణంగా విద్యార్థులలో అనేక పరిభాషలు, పర్యాయపదాలు ఉంటాయి మాటవరుసకి వాళ్లలో వాళ్ళు మాట్లాడుకొంటారు, తిట్టుకొంటారు కూడా- ఆయా భాషలలోనే, "సరి, సరి" ఆవిషయాలన్నీ మనకెందుకంటాము కాని వాళ్ళు వాడే వివిధ పదాలకు వ్యంగంగా ఏదో ఒక అర్థం గోచరిస్తూనే ఉంటుంది.

సాధారణంగా, తరచుగా లెండి మనకు వినిపించేవి, "పిక్క పెట్టడం," "మక్కీ ఎక్కించడం" వగైరా వీటి విషయమై విశేషంగా చర్చిస్తే విపరీతార్థం వినబడుతుంది

పూర్వం విధ్యార్థులు వేదపఠన సాగించే సమయంలో కొన్ని చింతపిక్కలు ప్రక్కను పోసుకునేవారట వేదం ఒకపరి చదివినంత మాత్రాన అబ్బేది కాదు అందుచేత వారు ఒకసారి చదివి, చింతపిక్కల్లో ఒక పిక్కతీసి వేరే పెట్టేవారు ఇలాగే ఒక్కొక్క పిక్కనే బయట వేరుగా పెట్టి ఎన్నిసార్లు చదివేరో లెక్కపెట్టేవారట ఇలా పిక్కలు పెట్టడం అనేమాట కాలక్రమాన అనేక విద్యార్థుల నోట జారి "పిక్క పెట్టడం"గా మారింది

తదుపరి ఒక గురువు, అతనివద్ద గురువాజ్ఞ ప్రకారం నడిచే ఒక శిష్యుడు పూర్వకాలంలో ఉండేవారట గురువుగారొకనాడు తన శిష్యుని పిలిచి ఒక తాటాకు గ్రంథాన్ని వేరొక తాళపత్రంమీద ఉన్నదున్నట్లుగా ఎక్కించమన్నారు కొంత వరకు రాసిన తరువాత శిష్యుని కొక ధర్మసందేహం పట్టుకుంది ఏమిటంటారా, "అసలు కాపీలో" కర్మవశాత్తూ ఛనిపోయిన ఒక ఈగ (మక్షి) ఒక అక్షరం మీద అంటుకొనివుంది. శిష్యుడు గురువుగారిని పమిపించేడు. గురూజీ ఉన్నదున్నట్లుగా రాయమంటారా? లేక కొద్దిగా మార్పు చేయమంటారా?" అని అడిగేడు "నీమొహం' ఉన్నదున్నట్లు రాయి" అని కఠినమైన ఆజ్ఞ ఇచ్చారు గురూజీ తాపత్రయపడి ఒక ఈగను పట్టుకొన్నాడు శిష్యుడు దానిని సరిగా అదే అక్షరంపై వేసి నిలబెట్టేడు గురువుగార్లు తనను మెచ్చుకొంటారనుకొన్నాడు

"ఇదంతా ఏమిటని" ప్రశ్నించాడ గురూజీ మక్షికి మక్షిని స్థాపించెను" (ఈగ ఉండవలసిన స్థానంలో ఈగనుంచేను) అని జవాబు అందింది ఆయనకు అప్పటినుంచే "మక్షికి మక్షి" అనేపదం "మక్కికి మక్కీ" అని వాడుకలోకొచ్చింది